క్లుప్తంగా

బహుమతులు అందజేత

కొల్లాపూర్: ఆర్టీసీ డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభలో మంగళవారం 10 మంది కండక్టర్లు, డ్రైవర్లకు ఆర్‌ఎం శ్రీదేవీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అంతకు ముందు కొల్లాపూర్, పెంట్లవెల్లి బస్టాండ్ ప్రాంగణాలను పరిశీలించారు. ఆమె వెంట డీఎం ఉమాశంకర్, సిబ్బంది ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఆకుతోట అభయాంజనేయస్వామి నూతన ఆలయ నిర్మాణం కోసం మంగళవారం గ్రామానికి చెందిన టీచర్ రవి రూ.10 వేలు విరాళంగా ఇచ్చాడు. ఆలయ అర్చకులు లోకేశ్వరయ్య ఉన్నారు.

మైలారం గ్రామాన్ని సందర్శించిన ఆర్డీఓ



బల్మూర్: మండలంలోని మైలారంలో మైనింగ్ తవ్వకాల అనుమతులు రద్దు చేస్తేనే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగిస్తామని గ్రామస్తులు సోమవారం ఫ్లెక్సీలతో నిరసన తెలిపారు. దీనికి అచ్చంపేట ఆర్డీఓ మాధవి స్పందించి మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మైలారం గుట్టపై మైనింగ్ అనుమతుల రద్దుకు ఉన్నతాధారికారులకు నివేదిక అందజేస్తామని వివరించారు. ఓటు హక్కు ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పరుశునాయక్, ఆర్‌ఐ శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్ అభ్యర్థులను ఓడించాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్ అభ్యర్థులను ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎత్తం పర్వతాలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో బీజేపీ బందిఖానా నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం అనే కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. మల్లురవిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శ్రీనివాసులు, గీత తదితరులు పాల్గొన్నారు.

జంగిరెడ్డికి స్వర్ణ నంది పురస్కారం

ఉప్పునుంతల: మండల కేంద్రానికి చెందిన నాయకుడు కొత్త చిన్న జంగిరెడ్డిని ఆదర్శ కళా నిలయం ఆధ్వర్యంలో స్వర్ణనంది పురస్కారంతో సన్మానించారు. ఈ మేరకు సోమవారం రాత్రి హైదరాబాద్ కింగ్‌కోటి తెలంగాణ సారస్వత పరిషత్‌లో జంగిరెడ్డిని అవార్డుతో సత్కరించారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపు అవార్డు అందించినట్లు పేర్కొన్నారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీనునాయక్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని కోరారు. విధుల్లో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. హోం ఓటింగ్‌పై అవగాహన కల్పించారు.

బీమా చేయించుకోవాలి

మన్ననూర్: రైతులు వ్యక్తిగత బీమాతో పాటూ పంటలకు బీమా చేయించుకోవాలని అమ్రాబాద్ మండల వ్యవసాయ అధికారి సందీప్ కోరారు. మంగళవారం మన్ననూర్‌లోని రైతు వేదిక ప్రాంగణంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐసీఐసీఐ ఫౌండేషన్ పెసిలిటేటర్ అంతయ్య వ్యవసాయ పరమైన సూచనలు సలహాలు తెలిపారు. రైతులకు ఓఆర్‌ఎస్ పాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈఓలు సీతారాం, భార్గవి, ముత్తాజ్‌బేగం, జావిద్, నిర్మల, సీడ్స్ డీలర్ భాస్కర్, హెల్త్ వర్కర్ జగన్ పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

నాగర్‌కర్నూల్: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని మున్సిపల్ కమిషనర్ నరేష్‌బాబు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఓటరుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. డీఆర్డీఓ కార్యాలయ సిబ్బంది క్రాంతి, మేనేజర్ యాదయ్య, మురళి, సిబ్బంది, సిబ్బంది ఉన్నారు.

ఆరు గ్యారంటీలను అమలుచేస్తాం

ఊర్కొండ: ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పబ్బతి ఆంజనేయస్వామిని ఆయన దర్శించుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వివిధ గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరారు. కొమ్మగోని వెంకటయ్య, ధ్యాప నిఖిల్ రెడ్డి, వీరస్వామి మాదిగ కార్యకర్తలు పాల్గొన్నారు.

'సర్కార్' విద్యార్థుల ప్రతిభ


గీత 10.0


హర్షియాబేగం 9.8


చందన 9.8


సింధూజ 9.8


అక్షిత 9.7


ఎండీ సమీర 9.8


శ్రావణి 8.3


మల్లేశ్వరి 9.3


పగిళ్ల వరలక్ష్మి 9.7

అచ్చంపేట రూరల్: ముస్లిం మైనార్టీ రెసిడెన్షియల్‌లో 32 మంది విద్యార్థులకు గాను 32 మంది ఉత్తీర్ణులు కాగా డి. శివ 10/10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 96 శాతం ఉత్తీర్ణత సాధించగా హర్షియాబేగం, చందన 9.8, జెడ్పీహెచ్‌ఎస్(బాలురు)లో 90శాతం, మనీషా 9.8, జెడ్పీహెచ్‌ఎస్ ఐనోల్ 100 శాతం, అక్షిత 9.7, కేజీబీవీ నడింపల్లి 83 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ నడింపల్లి 93 శాతం, జెడ్పీహెచ్‌ఎస్(బాలికలు) ఉర్దూ మీడియం టంగాపూర్ 100 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ (బాలికలు) 100శాతం ఉత్తీర్ణులయ్యారు. శ్వేత 9.8, ప్రభుత్వ ఉన్నత పాఠశాల 82 శాతం, దినేష్ 9.5, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 99 శాతం, లవ్యకుమార్ 9.7 జీపీఏ సాధించారు. ఆశ్రమ పాఠశాల అచ్చంపేట 100 శాతం, సిద్దాపూర్ 94శాతం ఉత్తీర్ణులయ్యారు.

కొల్లాపూర్: మండలంలో మొత్తం 442 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 410 మంది ఉత్తీర్ణులయ్యారు. పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు 82 మందికి గాను 80 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎస్.వైష్ణవి 10 జీపీఏ సాధించి టాపర్‌గా నిలిచింది. గాంధీ హైస్కూల్‌లో సాయిరాం యాదవ్ అనే విద్యార్థి 9.2 జీపీఏ సాధించారు. వైష్ణవి హైస్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత పొందారు. ఎస్.భువనేశ్వరీ అనే విద్యార్థిని 10 జీపీఏ సాధించింది. ప్రభుత్వ పాఠశాలల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు క్లాస్ మేట్ క్లబ్ సభ్యులు సన్మానం చేశారు.

కల్వకుర్తిరూరల్: పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో 80.5 శాతం ఉత్తీర్ణత సాధించారు. మార్చాలకు చెందిన సింధుప్రియ, కీర్తన, శబనాబేగం, చందనలు 9.2 జీపీఏతో రాణించారు.

దోమలపెంట: టీఎస్ జెన్‌కో పరిధిలోని డీఏవీ ఆంగ్ల పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఎస్‌డీ ముస్కాన్, బీఆర్‌కే మనోహర్, దీపిక్షా 9.7 జీపీఏ సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 8 మంది పరీక్షలు రాయగా అందరు ఉత్తీర్ణత సాధించారు. యు.సోని 8.3 జీపీఏతో ప్రతిభ కనబర్చింది.

తాడూరు: మండలంలోని 6 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు కస్తూర్బా గాంధీ పాఠశాలలకు చెందిన మొత్తం 374 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 336 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉన్నత పాఠశాలలోని విద్యార్థి నందిని 9.7 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

వంగూరు: మండల కేంద్రంతో పాటు రంగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన నాగభవాని, నందినిలు 9 జీపీఏ సాధించారు. గురుకుల పాఠశాలలో చదివిన సింధూజ 9.8 సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

బాలికలదే పైచేయి

కోడేరు: పదో తరగతి పరీక్షల్లో బాలికలదే పైచేయి నిలిచింది. మండలంలో మొత్తం 330 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 307 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కోడేరు గురుకుల పాఠశాలల్లో 67 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థిని గీత 10 జీపీఏ వైష్ణవి 9.7 జీపీఏలు సాధించారు. ఆదర్శ పాఠశాలల్లో 72 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 69 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పల్లవి 9.0,కవిత 9. 0, సనాబేగం 9.0 జీపీఏలు సాధించి పాఠశాల టాపర్లులుగా నిలిచారు. కస్తూర్బా పాఠశాలల్లో 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 37 మంది, రాజాపూర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల్లో 27 మందికి 23 మంది విద్యార్థులు, కోడేరు జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల్లో 73 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 66 మంది, నర్సాయిపల్లి లో 11 మంది పరీక్షలకు హజరుకాగా 9 మంది ఉత్తీర్ణులయ్యారు. మైలారం లో 13 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 11 మంది ఉత్తీర్ణత అయ్యారు. నందిని 8.7 జీపీఏ సాధించింది. కొండ్రావుపల్లి 11 మంది గాను 10 మంది ఉత్తీర్ణత సాధించి జ్యోతిలక్ష్మి 8.7 జీపీఏ సాధించింది.

ఉప్పునుంతల: మండలంలోని వెల్టూరు మహాత్మాజ్యోతిరావు పూలే బీసీ బాలికల విద్యాలయానికి చెందిన జి త్రిష 10 జీపీఏ సాధించి మొదటి స్థానంలో నిలిచింది. జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన ఎండీ సమీర 9.8 జీపీఏ సాధించి రెండోస్థానంలో నిలిచింది. మండలంలోని ఉప్పునుంతల, వెల్టూరు, కాంసానిపల్లి, పెనిమిళ్ల జడ్పీహెచ్‌ఎస్‌లతోపాటు ఉప్పునుంతల కేజీబీవీ, వెల్టూరు మహాత్మా జ్యోతి రావు పూలే బీసీ బాలికల విద్యాలయానికి చెందిన విద్యార్థులందరూ వందశాతం ఉత్తీర్ణత సాధించారు.

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో



ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే 10 జీపీఏ సాధించాను. పరీక్షల భయాన్ని తొలగించారు. ప్రణాళికాబద్ధంగా చదివా. కష్టపడి చదవడంతోనే ఉత్తమ ఫలితం సాధించాను. భవిష్యత్తులో మరింత రాణిస్తాను.

–ఎస్.వైష్ణవి. ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల, కొల్లాపూర్


తాడూరులో విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వెల్దండ: మండలంలోని బొల్లంపల్లి, వెల్దండ బాలుర ఉన్నత పాఠశాలల్లో 100 శాతం ఫలితాలను సాధించారు.

బిజినేపల్లి: ప్రభుత్వ పాఠశాలల నుంచి పాలెం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన విజయలక్ష్మీ 9.7 జీపీఏ, మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలకు చెందిన ఎం.చరణ్, అనుదీప్‌లు 9.7 జీపీఏ, గంగారం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన స్వాతి 9.5 జీపీ సాధించారని ఎంఈవో భాస్కరెడ్డి తెలిపారు. మొత్తం 665 మంది విద్యార్థులకు 583 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. తిమ్మాజిపేట మండలంలో 91శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన శ్రావణి 8.3 జీపీఏ సాధించింది.

తెలకపల్లి: మండలంలోని గౌరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో 101 మంది విద్యార్థులకు 100 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఆ పాఠశాలకు చెందిన కె లాల్‌కుమార్, ఉదయ్‌కిరణ్‌లు 10/10 సాధించి మండలంలో సత్తా చాటారు. పెద్దూరు ఉన్నత పాఠశాల, గడ్డంపల్లి ఉన్నత పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణులయ్యారు. లక్నారం ఉన్నత పాఠశాలలో 18 మందికి 18 మంది విద్యార్థులు, గురుకుల బాలికల పాఠశాలలో 80 మంది విద్యార్థులకు 80 మంది, కస్తూర్బాగాంధీ పాఠశాలలో 38 మంది, మహాత్మాజ్యోతిరావుపూలే బీసీ బాలుర పాఠశాలలో 64 మందికి 63 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఆలేరు ఉన్నత పాఠశాలలో 37 మంది , పెద్దపల్లి ఉన్నత పాఠశాలలో 37 మంది ఉత్తీర్ణత సాధించారు. తెలకపల్లి ఉన్నత పాఠశాలలో 99 మంది విద్యార్థులకుగాను 75 మంది ఉత్తీర్ణులయ్యారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని 13 పాఠశాలలో 558 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 518 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

మన్ననూర్: అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, వటువర్లపల్లి గిరిజన ఆశ్రమ (బాలురు)పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాలల ప్రిన్సిపాల్ రూపాదేవి, హెచ్‌ఎం విజయ భాస్కర్ తెలిపారు. అదేవిధంగా మన్ననూర్‌లోని పీటీజీ పాఠశాలలో 52 మంది విద్యార్థులకు 48మంది, గిరిజన ఆశ్రమ పాఠశాలలో (బాలికలు) 31 మంది ఉత్తీర్ణులయ్యారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన పల్లవి 9.5, కె చరణ్ 9.5 జీపీఏ సాధించారు.

బల్మూర్: మండల వ్యాప్తంగా 310 విద్యార్థులకు 307 మంది ఉతీర్ణత సాధించినట్లు ఎంఈఓ రామారావు తెలిపారు. మల్లేశ్వరి 9.3 జీపీఏతో మండల టాపర్‌గా నిలిచింది.

లింగాల: మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో, బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణులయ్యారు. పూలే గురుకుల పాఠశాలకు చెందిన ఎ.నవీన్ 10 జీపీఏతో, కస్తూర్బా విద్యాలయానికి చెందిన టి. కావ్య 9.5 జీపీఏ, అంబట్‌పల్లి పాఠశాలకు చెందిన సి. అశ్విని 9.3, గురుకుల పాఠశాలకు చెందిన ఎం .అశోక్ 9.3 జీపీఏతో తర్వాతి స్థానాలలో నిలిచారు.

చారకొండ: మండల వ్యాప్తంగా 76 శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి శంకర్ నాయక్ తెలిపారు. మండల కేంద్రం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 105 మందికి 75 మంది, కేజీబీవీ పాఠశాలలో 40 మంది, జూపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 14 మంది ఉత్తీర్ణులయ్యారు. కేజీబీవీ పాఠశాల విద్యార్థి పగిల్ల వరలక్ష్మి 9.7 సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం


రాంపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

లింగాల: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ఎంపీ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.ఆగస్టు 15 నాటికి రూ.2లక్షల రుణమాఫీని చేస్తామని సీఎం ప్రకటించారని గుర్తుచేశారు. రంగినేని శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రాథోడ్ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని మంతటి, గగ్గలపల్లి, ఎంటెట్ల గ్రామాల్లో డా మల్లురవి మద్దతుగా ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి ప్రచారం చేశారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజినేపల్లి: కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యమని రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ బహదూర్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగర్‌కర్నూల్ ఎంపీగా పోటీ చేస్తున్న మల్లురవిని గెలిపించుకుందామన్నారు. దానం బాలరాజు, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని అజిలాపూర్, అంతిరెడ్డిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు మోతిలాల్, పర్వత్‌రెడ్డి, మల్లేష్‌గౌడు తదితరులు ఉన్నారు.

ముమ్మరంగా బీజేపీ ఎన్నికల ప్రచారం

కల్వకుర్తిరూరల్: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా మంగళవారం విద్యానగర్ 108వ బూత్‌లో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు రాజుసాగర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. దేశ భద్రత కోసం బీజేపీని ఆదరించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, శ్రీకాంత్, బాలకృష్ణ, గోపి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్: మండలంలోని మొలచింతలపల్లి, ముక్కిడిగుండం, అంకిరావుపల్లి, కుడికిల్ల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సాయికృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోల్, గోపులాపూర్, సింగవరం గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఖలీల్, వెంకటేష్, పాల్గొన్నారు.


కల్వకుర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

వెల్దండ: మండలంలోని పోషమ్మతండా, సిలోనిబావితండా, రాచూర్, బైరాపూర్ తదితర గ్రామాల్లో బీజేపీ పథకాలను వివరించారు. శేఖర్‌రెడ్డి, నాయకులు బాలస్వామి, జంగయ్యయాదవ్, మోహన్ రెడ్డి, గణేష్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములవుదాం


మాట్లాడుతున్న ఎంపీపీ కొమ్ము మధు

అచ్చంపేట రూరల్: గ్రామాల అభివృద్ధిలో అందరు భాగస్వాములవుదామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కోరారు. మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో ఎంపీపీ శాంతాబాయి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వివిధ శాఖల అధికారులు అభివృద్ధి పనుల వివరాలను చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విధులకు హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మంత్రియానాయక్, ఎంపీడీఓ బాలచందర్‌సృజన్, ఎంపీటీసీలు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం నామమాత్రంగా కొనసాగింది. ఎంపీపీ కొమ్ము మధు అధ్యక్షతనలో 12 గంటలకు సమావేశం ప్రారంభమైంది. ముందుగా ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఈ కేతన్, ఎంఈఓ చంద్రుడు, ఎంపీటీసీ సభ్యులు జింకల ఈశ్వరయ్య, ఏపీఓ నిరంజన్, జెడ్పీటీసీ సభ్యురాలు సుమిత్ర, వైస్ ఎంపీపీ విజయనిర్మల, ఎంపీడీఓ కృష్ణయ్య పాల్గొన్నారు.

అటవీ వ్యవసాయంతో లాభాలు

బిజినేపల్లి: రైతులు సాధారణ వ్యవసాయంతో పాటు అటవీ వ్యవసాయంపై అవగాహన పెంచుకొని అటువైపు అడుగులు వేస్తే దీర్ఘకాలిక సమయంలో మంచి లాభాలు ఉంటాయని అటవీ జీవ వైవిధ్య సంస్థ డైరెక్టర్ ఈ. వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం పాలెం కేవీకేలో అటవీ జీవ వైవిధ్య సంస్థ, దూలపల్లి మరియు అటవీ వ్యవసాయ విభాగం, ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అటవీ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డైరెక్టర్ ఈ.వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ పొలాల్లో టేకు, శ్రీగంధం, ఎర్రచందనం వంటి మొక్కలు నాటితే కొద్ది సంవత్సరాల్లోనే లాభాలు గడించవచ్చన్నారు. అంతే కాకుండా వెదురు, మలబార్, వంటి వివిధ రకాల చెట్ల పెంపకం వలన వచ్చే లాభాల గురించి వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. ఎస్. పటానాయక్, ఏవి.రామాంజనేయులు, టి. చైతన్య, ఉషారాణి, శ్రీవాణి, శశిభూషణ్, తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

ఊర్కొండ: సైబర్‌మోసగాళ్లతో రూ.67 వేలు మోసపోయిన పోగొట్టుకున్న ఘటన మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని నర్సంపల్లిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం ఇంటర్ విద్యార్థి ప్రతాప్‌రెడ్డి ఉన్నత చదువుల కోసం ఆన్‌లైన్‌లో ఓ లింక్‌ను ఓపెన్ చేయగా రూ.100 అడిగగా అతని తల్లి ఖాతానుంచి పంపించగా వెంటనే సైబర్ నేరగాళ్లు రూ. 4000 లు తిరిగి జమ చేశారు. దీంతో ఆశపడ్డ విద్యార్థి నాలుగు దఫాలుగా డబ్బులు పంపించాడు. వెంటనే విద్యార్థి తల్లి ఖాతా నుంచి రూ.67 వేలు విత్ డ్రా అయ్యాయి. లింకు కూడా ఆఫ్ కావడంతో మోసపోయానని గుర్తించి బాలుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ వీరబాబు తెలిపారు.

సారా విక్రయిస్తున్న ఇద్దరిపై..

కోడేరు: మండలంలోని నర్సాయిపల్లిలో 16 లీటర్ల సారా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసునమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి తెలిపారు. అనంతరం వారిని డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి ఎదుట బైండోవర్ చేశారు.

సైబర్‌మోసం ఘటనపై..

బిజినేపల్లి: తిమ్మాజిపేట మండలంలోని అప్పాజిపల్లి గ్రామానికి చెందిన బోయ వెంకటేష్ బ్యాంక్ ఖాతా నుంచి రూ.2,36,000 నగదు మాయమైనట్లు మంగళవారం తిమ్మాజిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఏప్రిల్ 25వ తేదీన బ్యాంకులో నగదు తీసుకెళ్లేందుకు వెళ్లగా ఖాతాలో డబ్బులు లేవని బ్యాంకు అధికారులు చెప్పడంతో కంగుతిన్నాడు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్‌ఐ నరేందర్‌రెడ్డి తెలిపారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో జైలు శిక్ష

నాగర్‌కర్నూల్ క్రైం: మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జిల్లా సెకండ్‌క్లాస్ న్యాయమూర్తి రామయ్య మంగళవారం జైలు శిక్ష విధించినట్లు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాలకు చెందిన చిన్న చిన్నయ్యను జిల్లా సెకండ్‌క్లాస్ న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చగా విచారించి రెండురోజుల జైలు శిక్షతో పాటు రూ 2100 జరిమానా విధించినట్లు ఎస్పీ పేర్కొన్నారు.

రిమాండ్‌కు తరలింపు

లింగాల: మండలంలోని అంబట్‌పల్లిలో ఈ నెల 29న జరిగిన వివాహిత మహిళ వడ్య విజయ హత్య కేసు మిస్టరీ వీడింది. ఆమె భర్త చంద్రుడు నిందితుడని పోలీసుల విచారణలో తెలింది. నిందితుడిని మంగళవారం అచ్చంపేట కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించడంతో కల్వకుర్తి జైలు తరలించినట్లు తరలించినట్లు హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ తెలిపారు.

పులువురికి సన్మానం

చారకొండ: మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రాస్వామి బ్రహ్మోత్సవాలు గత నెల 15 నుంచి 28 వరకు కొనసాగాయి. భక్తులకు విద్యుత్, తాగునీరు, భద్రత, పరిశుభ్రతపై సక్రమంగా విధులు నిర్వర్తించిన శ్రీను, శ్యామ్‌లతో పాటు పలువురిని సన్మానించారు. మంగళవారం దేవాలయంలో ఆలయ చైర్మన్ రామశర్మ శాలువాతో సత్కరించి, ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ నిరంజన్, ఆలయ అర్చకులు లక్ష్మణ్ శర్మ, తదితరులు ఉన్నారు.

ఓటింగ్ శాతం పెంచుతాం



కల్వకుర్తి: ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకుంటామని కల్వకుర్తి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీను తెలిపారు. మంగళవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో 9 ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్‌ఎస్‌టీ టీంలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు రూ.8.30 లక్షల నగదు, 7,939.21 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశామని తెలిపారు.

పోస్టల్, హోం ఓటింగ్‌కు అంతా సిద్ధం

85 ఏళ్లు పైబడిన వారికి హోం ఓటింగ్, ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి ఇచ్చే పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏఆర్వో శ్రీను తెలిపారు. నియోజకవర్గంలో 88 మంది హోం ఓటింగ్, 2,200 మంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నారని ఆయన అన్నారు.

బోరు డ్రిల్లింగ్

పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్టలో మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో బోరు డ్రిల్లింగ్ చేయించారు. నీరు పుష్కలంగా రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. డబ్బ రాముడు, రాఘవేంద్ర, డబ్బ గోవిందు, మదుగం వెంకటేశ్వర్లు, కొట్టం కురుమయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

గందరగోళంగా చేపల వేట పంచాయితీ

తాడూరు: మండలంలోని గోవిందాయిపల్లి పెద్ద చెరువులోని చేపలవేట పంచాయితీ గందరగోళంగా మారింది. మంగళవారం చేపలు పట్టేందుకు గ్రామస్తులు, మత్స్యకారులు చెరువులోకి దిగడంతో పంచాయితీ వివాస్పదంగా మారింది. గ్రామానికి చెందిన మత్స్య సంఘం సభ్యులు 12 వాటాలు ఉండగా వారితోపాటు గ్రామంలో కలిపి 450 వాటాలు ఉండాలని గతం మాదిరిగానే చేపలు పట్టేందుకు గ్రామస్తులమంతా సహకరిస్తామని చెప్పారు. ఇందుకు సంబంధించి ఇరువర్గాల మధ్య చర్చలు జరిగాయి. చేపలు పట్టడం వాయిదా వేశారు. తిరిగి మంగళవారం చేపలు పట్టేందుకు మత్స్యకారుల సంఘం సభ్యులు చెరువులోకి దిగడంతో గొడవ ప్రారంభమై ఒక దశలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానిక ఎస్‌ఐ మహేష్, తెలకపల్లి ఎస్‌ఐ నరేష్‌తోపాటు మరో 10 మంది సిబ్బంది రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలకు నచ్చచెప్పారు. అగ్రిమెంట్ ఖరారు చేసే క్రమంలో మళ్లీ వ్యవహారం మొదటి వచ్చింది.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పెద్దకొత్తపల్లి: మండలంలోని సాతాపూర్ పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పోలీసు అబ్జర్వర్ ఐపీఎస్ అమోష్‌జీవన్‌గోన్‌కార్ మంగళవారం పరిశీలించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దార్ యూసూఫ్అలీ, ఎస్‌ఐ సతీష్‌లకు సూచించారు. మండలంలోని పోలింగ్ స్టేషన్‌లో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వివాహిత ఆత్మహత్య

అచ్చంపేట రూరల్: పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలోని కాలనీకి చెందిన వివాహిత సాయిసుధ(26) మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. అదే కాలనీకి చెందిన ఉమాశంకర్‌తో నాలుగేళ్ల కిందట ప్రేమ వివాహమైంది.

బీజేపీ, కాంగ్రెస్ హామీలు నమ్మొద్దు


మాట్లాడుతున్న గువ్వల బాలరాజు

బిజినేపల్లి: బీజేపీ, కాంగ్రెస్ హామీలు నమ్మొద్దని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తిమ్మాజిపేట మండలంలోని ఆర్సీతండా, రాళ్లచెరువు తండా, ఆవంచ, మారేపల్లి, ఇప్పలపల్లి, మరికల్ గ్రామాల్లో ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

చారకొండ: ఆర్‌ఎస్పీని ఆశీర్వదించాలని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు అన్నారు. మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.

లింగాల: ఎంపీగా ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించుకుందామని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో సత్యం, కృష్ణయ్య, సురేష్, రమేష్, శివశంకర్, లక్ష్మణ్, రాజేష్ ఉన్నారు.